www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 25 డిసెంబర్ 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

భారీ వర్షాలకు నిలిచిన 'దాళ్వా' పనులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

పంట పొలాల్లో నిలిచిన పనులు

అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా భారీవర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో చురుగ్గా సాగుతున్న దాళ్వా పనులు నిలిచిపోయాయి. వర్షాలకు మెయిన్ రోడ్లు నిర్మానుష్యంగా తయారయ్యాయి. వ్యవసాయ అధికారులు ఈ నెల 31 నాటికి వెదజల్లడం పూర్తి చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల ఆవాల పంట పండించుకునేందుకు అవకాశం ఉందని వారు తెలియజేస్తున్నారు. అయితే రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు పంట పనులను నిలిపివేశారు. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించడంతో రైతులు పొలాలకు వెళ్లి విత్తనాలు జల్లే అవకాశం లేకపోవడంతో పనులు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అమ్మకు వందనం ఏదీ?

ఆశగా ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

'అమ్మకు వందనం' పథకం కోసం జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆశగా ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వం అమ్మఒడి పథకాన్ని 2019-2020 విద్యా సంవత్సరం నుంచి 2022-23 విద్యాసంవత్సరం వరకూ వరుసగా నాలుగేళ్ల పాటు అమలు చేసింది. తొలి ఏడాది జనవరి 9న ప్రారంభించగా అదే ఏడాది కరోనా విజృంభించింది. దీంతో అప్పటికి పాఠశాలల నిర్వహణ లేకపోయినప్పటికీ ఎంపిక చేసిన వారందరికీ అర్హులుగా చేర్చి అమ్మఒడిని అందజేసింది. రెండో ఏడాది 2021 జనవరి 9న అమలు చేసి నిబంధనల కొర్రీ విధించింది. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని విద్యా ప్రమాణాలు పెంచేందుకు అంటూ 75 శాతం హాజరు తప్పనిసరి చేసింది. మూడో ఏడాది 2022 జూన్ 7న, నాలుగో ఏడాది 2023 జూన్ 28న అమ్మఒడి పథకం నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసింది. ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు గడిచినా ఇంకా అమ్మకు వందనం అందలేదు. వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తామని మంత్రి ప్రకటించినా, కనీసం ఈ మేరకు చర్యలు ఏవీ కనిపించకపోవడంతో విద్యార్థుల తల్లుల్లో ఆందోళన నెలకొంది.

గతేడాది 1,55,768 మందికి లబ్ధి

2022-2023 విద్యా సంవత్సరానికి గానూ 1,55,768 మంది తల్లుల ఖాతాల్లో రూ.233 కోట్ల నగదు జమజేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. 2021-2022 సంవత్సరానికి రూ.2.228 కోట్లు జమ చేశారు. ఉమ్మడి జిల్లాలో 2019-20, 2020-21లోనూ అమ్మఒడి పథకం ఫలాలు లబ్దిదారులకు గత ప్రభుత్వం అందించింది. అయితే తొలి ఏడాది రూ.15వేల చొప్పున జమ చేసి ఆపై వివిధ కారణాలతో పాఠశాల నిర్వహణ ఖర్చుల పేరుతో కోత విధించింది.

తల్లిదండ్రులు ఎదురు చూపులు

ఎన్నికల మేనిఫెస్టోలో టిడిపి ప్రభుత్వం 'అమ్మకు వందనం' పేరుతో ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రూ.15వేలు అందిస్తామని తెలిపింది. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచింది. పలుమార్లు కేబినెట్ సమావేశం నిర్వహించారు. అయితే అమ్మకు వందనంపై ఇంత వరకూ విధి విధానాలు నిర్ణయించలేదు. కేబినెట్‌లో కూడా చర్చ నిర్వహించిన దాఖలాలు లేవు. కనీసం ప్రభుత్వ పెద్దలు దీని ఊసే ఎత్తలేదు. గత ప్రభుత్వంలో పాఠశాలలు తెరిచిన తర్వాత అమ్మఒడి పథకాన్ని అందించింది. ఆ డబ్బులతో ఆయా పాఠశాలలు, కళాశాలల్లో ఫీజులు చెల్లించుకునే అవకాశం ఉండేది. ఈ ఏడాది పరిస్థితిపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది రూ.500 కోట్ల వరకూ అందజేసేందుకు అవకాశం ఈ విద్యా సంవత్సరం అమలు చేయబోయే అమ్మకు వందనం పథకం లబ్దిదారుల సంఖ్య రెట్టింపు కానుంది. ఒకే ఇంట్లో ఎంత మంది పిల్లలు స్కూలు, కళాశాలకు వెళ్లినా వారందరికీ అమ్మకు వందనం అమలు చేస్తామని ఎన్నికల ముందు టిడిపి ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జిల్లాలో గత ప్రభుత్వం అందజేసిన గణాంకాలను బట్టి పోల్చి చూస్తే సుమారు రూ.500 కోట్ల వరకూ అందించాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకూ ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి విధి విధానాలు జిల్లా విద్యాశాఖకు రాలేదు. కేవలం ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ పథకాన్ని అమలు చేస్తారా? లేక ఎయిడెడ్, ప్రయివేటు విద్యార్థులకూ అమలు చేస్తారా? అనే సందేహం తల్లిదండ్రులను వెంటాడుతోంది.



28న వేట నష్టపరిహారం పంపిణీ

ప్రజాశక్తి - అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

జిల్లాలోని ఏడు మండలాల పరిధి లో 54 గ్రామాలకు చెందిన మత్స్య కారు లకు ఆరో విడత ఓఎన్‌జిసి నష్టపరిహారాన్ని ఈనెల 28 న తాళ్లరేవు మండలం కోరంగి నందు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. ఈ మేర కు మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ నందు అధికారులతో సన్నద్ధత ఏర్పాట్లపై సమీ క్షించారు. ఆయన మాట్లాడుతూ ఓఎన్‌జిసి కెజి.బేసిన్ పైప్‌లైన్ డ్రిల్లింగ్ కార్యకలాపాల సమయంలో మత్స్య కారుల చేపలవేట నిషేధ నష్టానికిగాను ఆరో విడత నష్టపరిహారాన్ని ఈ నెల 28న తేదీ కోరంగి నందు ఓఎన్‌జి ద్వారా పంపి ణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, మత్స్యశాఖల మంత్రి కె.అచ్చెన్నాయుడు, రాష్ట్ర గనులు, ఆబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని తెలి పారు. ఏడు మండలాల పరిధిలోని 54 గ్రా మాల్లో సుమారుగా 16,408 మత్స్య కారులకు ఐదున్నర మాసాలకుగాను ఒక్కొక్కరికి రూ.11,500 చొప్పున రూ.63,250 లను వెరసి మొత్తం రూ.103కోట్ల78లక్షల600 ప్రత్యక్ష నగదు బదిలీ విధానంలో బ్యాంకు ఖాతాలకు జమ చేయనున్నట్లు తెలిపారు అదే విధంగా కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలంలో 15 గ్రామాలకు చెం దిన 7,050 మత్స్యకారులకు నష్టపరి హారాలు చెల్లించనున్నట్లు తెలిపారు. రెండు జిల్లాల డివి జన్లకు చెందిన ఆర్‌డిఒలు, డిఎస్‌పిలు, జిల్లాకు చెందిన డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు జిల్లా మత్స్య శాఖ అధి కారి సమన్వయంతో ఆ కార్యక్ర మాన్ని విజయ వంతం చేయాలన్నారు. కార్యక్రమ ంలో ఆర్‌డిఒ కె.మాధవి, డిఆర్‌డిఎ, డ్వామా పథక సంచాల కులు శివశంకర ప్రసాద్, ఎస్ మధు సూదన్, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిశీలన

ప్రజాశక్తి - రామచంద్రపురం

రికార్డులు పరిశీలిస్తున్న డిఐజి బి.శివరాం

ద్రాక్షారామంలో గల సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ డిఐజి బి.శివ రామ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు ప్రివిజినల్ సవరణ చేశామని, ప్రస్తుతం అప్రూవల్ కమిటీ పరిశీలనలో ఉందని తెలిపారు. ఇందుకు సంబందించిన డేటా ఎంట్రీ రికార్డులను సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వారీగా పరిశీలిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ద్రాక్షారామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ రికార్డులు పరిశీలిం చామని తెలిపారు. ద్రాక్షారామ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన డిఐజి శివరామ్‌కు సబ్ రిజిస్ట్రార్ ఆర్ఎస్.రాణి, కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు.

చెస్ క్రీడాకారిణికి ఎంఎల్ఎ దాట్ల అభినందన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

షీల్డ్ సాధించిన విద్యార్థినిని అభినందిస్తున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

రాష్ట్ర స్థాయి గురుకుల పాఠశాలల చెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన భావన శ్రీదేవి నాగ సాహితీని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అభినందించారు. తానేలంక పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కు చెందిన 8వ తరగతి విద్యార్థిని వేదరాజు భావన శ్రీదేవి నాగ సాహితి ఇటీవల ఏలూరు జిల్లా పెదవేగి గురుకుల పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో జూనియర్ జోనల్ విభాగంలో మొదటి స్థానం సాధించింది. విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయం నందు ఎంఎల్ఎ సుబ్బరాజు విజేతగా నిలిచిన నాగ సాహితిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

తీరంలో అలజడి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం


వాసాలతిప్ప తీరంలో ఎగసిపడుతున్న అలలు

వాయుగుండం ప్రభావంతో మంగళవారం ఉప్పలగుప్తం సముద్ర తీరంలో అలజడి నెలకొంది. సముద్రపు అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతూ సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఉదయం నుంచి రాత్రి వరకు అడపాదడపా కురుస్తున్న వర్షానికి తోడు ఈదురుగాలులు వీస్తుండటంతో చలిగాలులకు ముఖ్యంగా వృద్ధులు చంటి పిల్లలు వణికి పోతున్నారు. తీర గ్రామాలైన ఎస్.యానాం, వాసాలతిప్ప, ఎన్.కొత్తపల్లి, రాఘవులపేటలలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా ఇంటికే పరిమితం అయ్యారు. మరో రెండు రోజులు మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో, ఒక వైపు చలిగాలులతో ప్రజల ఆందోళన చెందుతున్నారు.

సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

సమస్య ఉత్పన్నమైనప్పుడు దానిని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కొత్తపేట డిఎస్‌పి వై.గోవిందు అన్నారు. మంగళవారం ఆయన ఆత్రేయపురం పోలీస్ స్టేషన్లో బొబ్బర్లంక, ధవళేశ్వరం గ్రామాలకు సంబంధించి ఫిషర్ మేన్ సొసైటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లా డుతూ చేపల వేట శాంతియుతంగా చేసుకో వాలని, రొయ్య సీడ్ ఎవరి పరిధిలో వారు పట్టు కోవాలని సూచి ంచారు. సమస్య ఉన్నట్ల యితే తమ దృష్టికి తీసు కొచ్చి శాంతియుతంగా పరిష్క రించు కోవాలన్నారు. ఆయన వెంట సిఐ సిహెచ్.విద్యాసాగర్ ఉన్నారు.

ఆర్‌డిఒకు వినతి పత్రం అందిస్తున్న కార్మికులు

సమస్యలపై ఆర్‌డిఒకు వడ్రంగి కార్మికుల వినతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

వడ్రంగి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కామాక్షి దుర్గా కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల కు వినతిపత్రం అంద జేశారు. మంగళవారం నిర్వహించిన కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణ మూర్తి మాట్లా డుతూ విశ్వకర్మ యోజన పథకం ఆన్‌లైన్ చేస్తున్నామని, వీరికి శిక్షణా తరగతులను రామచంద్రపురంలో నిర్వహించాలన్నారు. టింబర్ డిపోలో వేపకర్రతో గుమ్మాలు, కిటికీలు, తలుపులు వంటివి రెడీమేడ్ తయారు చేయడం వలన చేతి వృత్తుల కార్పెంటర్లకు ఉపాధి లేకుండా పోతున్నదని, రెడీమేడ్ పై ఆంక్షలు విధించాలని, కార్పెంటర్లు ఇతర రాష్ట్రాలైన (బిహార్, ఉత్తరప్రదేశ్) ఎపి రాష్ట్రంలో పని చేయుట వలన ఉపాధి కోల్పోతున్నామని వారిని అరికట్టాలని ఆర్‌డిఒ డి.అఖిలకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో గానాల సాయి, రామోజు శ్రీనివాస్, దంగేటి రామకృష్ణ, మండ పాక నాగేశ్వరరావు, అద్దాల వీర బ్రహ్మ ం, తామరపల్లి వీరబాబు,బలగం ప్రసాద్, గున్నే పల్లి, భీమశంకరం తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన

కలెక్టరేట్ వద్ద బహుజన సమాజ్ పార్టీ నాయకుల నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, జిల్లా ఎస్‌సి సంక్షేమ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం నిరసన తెలిపారు.

అమలాపురం: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను ఉద్దేశపూర్వకంగా కించపరుస్తూ పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జాతీయ అధ్యక్షురాలు ఇచ్చిన పిలుపులో భాగంగా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం గా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో నియంతగా వ్యవహరిస్తూ రాజ్యాంగ రచించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లా బత్తుల సత్యం, మూడు జిల్లాల ఇన్‌ఛార్జ్ బత్తుల లక్ష్మణరావు, జిల్లా ఇన్‌చార్జ్ కాండ్రేగుల నరసింహం, కాశీ లక్ష్మి భవానీ, జిల్లా అధ్యక్షులు కుసుమ వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు వాకపల్లి భీమరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా త్రిమూర్తులు, జిల్లా కోశాధికారి సాకా రాజారావు,అమలాపురం నియోజ కవర్గం ఇన్‌చార్జ్ పొలమూరి మోహన్ బాబు,తాడి రాంబాబు, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ కొత్తియ్య, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గడియారం స్తంభం సెంటర్‌లో నిరసన తెలియజేసింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు మాట్లాడుతూ అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. అమిత్ షా ను వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేసి దేశద్రోహం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సిహెచ్.మేరీరూత్, కత్తుల సౌజన్య, బొంతు వరలక్ష్మి, వాకపల్లి సుజాత, పి.అరుణకుమారి, సిహెచ్.సుజాత, అనూష, కుమారి పాల్గొన్నారు. బాబా సాహెబ్ అంబేద్కం పై కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలని .లేని పక్షం లో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిం చారు. కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, అమలాపురం పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబీ, అమలాపురం కోఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిని, ఎఐసిసి మెంబర్ చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, ముషిణి రామకృష్ణ రావు, గెడ్డం సురేష్ బాబు, మాచవరం శివన్నా రాయణలు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్లు కోట శ్రీనివాసరావు, పాలెపు ధర్మారావు, సరెల్ల ప్రసన్న కుమార్, రౌతు ఈశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిసిసి మెంబర్ మాచవరపు శివన్నా రాయణ, కుడుపూడి శ్రీనివాసరావు, నిమ్మకాయల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గడియాల స్తంభం వద్ద ఎస్‌సి సంక్షేమ సంఘం నిరసన

కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన

బిసి కాలనీలో కూలిన కల్వర్టు, (ఇన్‌సెట్)లో రోడ్డు కు ఏర్పడిన గొయ్యి

యర్రపోతవరంలో కూలిన కల్వర్టు

ప్రజాశక్తి రామచంద్రపురం

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కె.గంగవరం మండలంలోని యర్ర పోతవరం బిసి కాలనీ కల్వర్టు వంతెన ఒకవైపు కూలిపోయింది. దీంతో కల్వర్టుకు అనుకున్న రోడ్డు గొయ్యి ఏర్పడి గ్రామస్తులకు నడవడానికి వీలు లేకుండా పోయింది. 1996లో నిర్మించిన ఈ కల్వర్టు కొన్నేళ్లుగా శిథిలావస్థకు చేరుకుని మంగళవారం ఒకవైపు కుంగి కూలింది. ప్రమాద భరితంగా ఉన్న ఈ కల్వర్టు గొయ్యి పై గ్రామస్తులు కొన్ని రాళ్లతో పూడ్చినప్పటికీ కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. దీనివల్ల రాత్రి సమయంలో ప్రయాణించేందుకు వాహనదారులు భయపడుతున్నారు. వెంటనే మరమ్మతులు నిర్వహించి అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు మహిళలు కోరుకుంటున్నారు. సుమారు వెయ్యి మంది నివసిస్తున్న ఈ కాలనీ కి ఈ కల్వర్టు ప్రధాన ఆధారం దీనిపై అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టా లని గొయ్యిని పూడ్చి రహదారి పునరు ద్ధరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రైతు సేవా కేంద్రంలో ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

రబీ 2024 -25 పంట సీజన్ కు సంబంధించి రైతులంతా రైతు సేవా కేంద్రంలో పంట నమోదుతో పాటు ఇకెవైసి చేయించుకోవాలని ఆలమూరు సహాయ వ్యవసాయ సంచాకులు ఎడిఎ ఎకె. నాగేశ్వర్ అన్నారు . మంగళవారం నేలటూరులో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరి సాగుపై దాళ్వాలో సమగ్ర యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, వరిలో కలుపు యాజమాన్య పద్ధతులు, వరి సాగులో అధిక దిగుబడులు పొందేందుకు ప్రస్తుతం ఉన్న యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఎఒ రమేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అగ్రిస్టాల్, ప్రతి రైతుకు ఆధార్ తరహాలోనే 14 నెంబర్లు గల రైతు యూఐడి గల కార్డును జారీ చేయనున్నట్లు తెలిపారున. ఈ కార్యక్రమం ఈనెల 26 నుంచి ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో గల గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రైతులు నమోదు చేసుకోవచ్చున్నారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కెవిఎన్.రమేష్‌కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు వి.స్వామి, గ్రామ ఉపసర్పంచ్ శనక్కాయల సుబ్రహ్మణ్యం, నీటి సంఘం మెంబర్ మల్లిపూడి వెంకట్రావు ,గ్రామ నాయకులు పెనుమర్తి వెంకట్రావు, పుట్టా దొరబాబు, బొబ్బా శ్రీనివాస్ , రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎడిఎ నాగేశ్వరరావు

పాణింగపల్లిలో వృద్ధులకు రగ్గుల పంపిణీ

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలోని పాణింగపల్లి గ్రామంలో పల్లి శేషారావు జ్ఞాపకార్థం మంగళవారం కుటుంబ సభ్యులు వృద్ధులు, పేదలకు, రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పదవ తరగతి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా వృద్ధులకు, వికలాం గులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేయడం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. పాస్టర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రగ్గులు దుప్పట్లు పంపిణీ చేసిన కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అచ్యుత రామారావు, శాంతికుమారి, మణికుమారి, వెన్నెల, పాస్టర్ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వృద్ధులకు రగ్గుల పంపిణీ

కార్టూ'నిజం'



గోల్డ్ మెడల్స్ సాధించిన సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు

కరాటే పోటీల్లో సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

కాకినాడ ద్రోణ బ్యాట్మెంటేషన్ ఇండోర్ స్టేడియం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండల కేంద్రంలోని శ్రీసిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారని స్కూల్ అధినేత కె.ముల్లారావు మంగళవారం తెలిపారు. ఇందులో బాయ్స్ సీనియర్స్ ఎ విభాగంలో గెద్దాడ జాయ్ కిరణ్, బి విభాగంలో గుత్తుల షణ్ముఖ్ గోల్డ్ మోడల్స్, గర్ల్స్ విభాగంలో కట్టా అనుశ్రీ కార్తీక్ గోల్డ్ మెడల్, జూనియర్స్ బాయ్స్ ఎ విభాగంలో బండి దేవిక్ ఆశీస్ గోల్డ్ మెడల్, సి విభాగంలో కాండ్రేగుల బాలసుబ్రమణ్య వీర ప్రశాంత్ గోల్డ్ మెడల్ సాధించినట్లు శ్రీ సిద్ధార్థ హైస్కూల్ కరాటే కోచ్ టి.వెంకటలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను సిద్ధార్థ స్కూల్ అధినేత కె.ముల్లా రావు, ప్రిన్సిపల్ ఏ.ఇందిర నిర్మల, హైస్కూల్ ప్రిన్సిపల్ ఆర్.గుణశేఖర్, తదితరులు అభినందించారు.

తీర ప్రాంత భద్రతపై సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నందు విశాఖపట్నం కోస్టల్ సెక్టార్ పోలీస్ అడిషనల్ ఎస్‌పి, మధుసూదన్‌రావు, జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు, కోస్ట్ గార్డ్ అధికారులతో సమావేశం నిర్వహించి సముద్ర తీర ప్రాంత భద్రత, రక్షణ చర్యలపై కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రపు తీర ప్రాంత భద్రతను మరింత మెరుగుపరిచే విధంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ఆదేశించారు. మత్స్యశాఖ అధికారులు సముద్ర తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారుల పడవలకు ఈ యొక్క ట్రాన్స్పాండర్స్ టెక్నాల జీని బ్యాటరీ సహకారంతో ఏర్పాటు చేసి భద్రత,రక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఐదు సంవత్సరాలుగా తీర ప్రాంతంలో చోటు చేసుకున్న సంఘటనలపై ఆయన అధికారుల ద్వారా ఆరా తీశారు. సముద్ర ప్రాంతంలో నిఘా కొరకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోలింగ్ కార్యక్రమాలను బలోపేతం చేయాలన్నారు కార్యక్రమంలో మెరైన్ సిఐ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ విజయ్‌కు ఉత్తమ పరిశోధకునిగా అవార్డు

ప్రజాశక్తి- మామిడికుదురు

ఉత్తమ పరిశోధకుని అవార్డు అందుకుంటున్న యరంశెట్టి విజయ్

మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలకు చెందిన ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ యర్రంశెట్టి విజయ్ సత్యప్రసాద్ ఉత్తమ పరిశోధకుడు అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆయనకు మంగళవారం పలువురు అభినందనలు తెలిపారు. కరేబియన్ సైన్స్, టెక్నాలజీస్ ఇన్ఫైడ్ జర్నల్‌లో డాక్టర్ యర్రంశెట్టి విజయ్ సత్యప్రసాద్ సమర్పించిన 'బ్యూటిఫుల్ రిలేషన్షిప్ బిట్వీన్ నానో టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్' పరిశోధన పత్రానికి ఉత్తమ పరిశోధన పత్రం అవార్డు లభించింది. అలాగే నానో టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ రెండూ ఒక దానిపై ఇంకోటి ఆధారపడే విధానం, కంప్యూటర్స్‌లో నానో పదార్థాలు ఉపయోగపడే వైనం లాంటి విషయాలను అందులో వివరించినందుకు గాను ఆయన 'ఉత్తమ పరిశోధకుడు' అవార్డు కూడా అందుకు న్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో తిరుచానూర్ శ్రీ పద్మావతి స్కూల్ ఆఫ్ ఫార్మసీలో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో ఆయన ఈ అవార్డులను అందుకున్నారు. కృత్రిమ మేధ, మల్టీడిసిప్లినరీ వ్యూహాలపై జరిగిన అంతర్జా తీయ కాన్ఫరెన్స్‌లో ఆయన పరిశోధన పత్రాన్ని సమర్పించడం ద్వారా ఆయనకు ఈ ఘనత లభించింది. ఆంధ్ర, ఆదికవి యూనివర్సి టీలు, జెఎన్‌టియుకె పూర్వపు విసి సుంకర రామకృష్ణా రావుతో పాటుగా రాష్ట్రంలో పలు యూనివర్సి టీల రిజిస్ట్రార్లు, అధికారులు ఆయనకు ఈ అవార్డు ధ్రువీకరణ పత్రాలు అంద జేశారు. డాక్టర్ యర్రంశెట్టిని దీప్తి విద్యా సంస్థలు చైర్మన్ డివివి.సత్య నారాయణ, సాయిదీప్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జక్కం పూడి శివ ప్రసాద్, దీప్తి సహాయ ప్రిన్సిపాల్ మోకారంగారావు, అధ్యాపకులు అభినందించారు.

ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా వినియోగదారుల వ్యవహారాలు ఆహార, పౌరసరఫరాల విభాగం ఆధ్వ ర్యంలో మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని 'వినియోగదారుల న్యాయ పాలనకు వర్చువల్ విధానం డిజిటల్ సౌలభ్యం' ఇతివృత్తం ఆధారంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి టి.నిషాంతి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో వస్తువు సేవల వినియోగదారులు కొనుగోలు చేసిన వస్తువుకు రసీదు తీసుకోకపోవ డం వంటి నిర్లిప్తత అవగా హన లేమితో ఎన్నో విధా లుగా మోసపోతున్నారని హక్కుల గురించి స్పష్ట మైన అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వినియోగదారులు ఐఎస్‌ఐ సర్టిఫైడ్ మార్కింగ్ ఉన్న వస్తువులనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఆహారం ఔషధాలు విషయంలో గడువు తేదీని తప్పనిస రిగా పరిశీలించుకోవాలన్నారు. ఇటీవల వినియోగదారుల అభిరుచులు ఆలోచ నలను ప్రభావితం చేస్తూ వ్యాపార సంస్థలు మోస పుచ్చుతున్నాయని తగ్గింపు ధరలు ఒకటి కొంటే ఒకటి ఉచితం వంటి మాయలో పడి వినియోగదారుల నష్ట పోతున్నారన్నారు. ప్రతి వినియోగదారుడు కొను గోలు ప్రక్రియలో మేల్కో వాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. వ్యాపార సంస్థల్లో జవాబుదారీతనం నైతికత లోపించడం వల్ల విని యోగదారులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నా రన్నారు.వస్తువులు, సేవల నాణ్యత, సామ ర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం వీటికి సంబం ధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే విని యోగదారుల హక్కన్నా రు. వినియోగదారుల ప్రయోజనార్ధం, హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల హక్కుల పరిరక్ష ణ చట్టాన్ని 1986 డిసెంబర్ 24న అమల్లోకి తెచ్చార న్నారు. ఈ చట్టం ప్రకారం వినియోగదా రులకు హక్కులు సంక్ర మించాయన్నారు. డిఎస్‌ఒ ఉదయభాస్కర్ మాట్లా డుతూ వినియోగదారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువు సేవల నుంచి రక్షణ పొందే హక్కు, అవస రాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తు వులు, సేవలను పొందే హక్కు సమాచారం పొందే హక్కు అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగదారు లకు రక్షణ కల్పించేందు కు, వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, గురించి తెలియజేయాలన్నారు. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉందన్నారు. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు, వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసుకోవడం మంచి దన్నారు. సముచిత రేటులో నాణ్యత,సేవలు పొందడం ప్రాతినిధ్యం వహించే హక్కు వినియో గదారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం వినియోగదారుల సంక్షేమార్ధం ఏర్పాటుచేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవా లోపాలు, వస్తు లోపాల నుంచి పరిహారం పొందే హక్కు, వినియోగదారు లు మోసానికి గురైనప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొం దడం వినియోగదారులు నిరంతరం తమ హక్కు లను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం అవసరమన్నారు. పలువురు ఫోరం నిర్వ హకులు వక్తలు మాట్లా డుతూ నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్లైన్లో,ఈ కామర్స్, టెలీ షాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారన్నా రు. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సం దేశాలతో మోసగించడం పెరిగిపోతున్నదని, దీంతో వినియోగదారుల హక్కు ల రక్షణకోసం కొత్త చట్టా ల ఆవశ్యకత ఏర్ప డింద న్నారు. 1986 నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందిం చారని. ఈ చట్టం 2020 సంవత్సరంలో అమ లులోకి వచ్చిందన్నారు. వాణిజ్య వ్యాపారాల్లో పనిచేసేవారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవ హరించినప్పుడు తక్కువ సమయంలో అతితక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియో గదారుల ఫోరాల్ నీ, కమి షన్లను ఆశ్రయించి వ్యక్తి గతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం ఉందన్నారు. సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారని, నూతన వినియోగదారు ల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాల స్థాయి నుంచి, వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమ లుపై గురించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా తూనికలు కొలతలు శాఖ సహాయ నియంత్రణ అధికారి రాజేష్ మాట్లా డుతూ మానవుని జీవనశైలి ఉదయం లేచిన దగ్గర నుండి సాయంత్రం వరకు తూనికలు కొలతలతో పెనవేసుకుని ఉంటుందని ఉదయాన్నే లేచిన వెంటనే పాలు కొలతలతో ఆరంభమవు తుందని తెలిపారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో అద్దంకి అమరేశ్వరరావు, ఎం.శ్రీనివాస్ నరేష్, బివిజి.సత్యనారాయణ, జిల్లా మేనేజర్ పౌర సారఫరాల శాఖ బాల సరస్వతి, సహాయ మేనేజర్ నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న జెసి, ఇతర అధికారులు

నేరాలు ఘోరాలు

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పురుగుల మందు తాగిన ఒక వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చందుర్తి గ్రామానికి చెందిన బొల్లం సత్తిబాబు(47) డ్రైవర్‌గా పనిచేస్తూ 5 నెలల క్రితం పక్షవాతానికి గురయ్యాడు. నాటి నుంచి ఆసుపత్రికి తిరుగుతూ మందులు వాడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. ఒకపక్క పక్షవాతాం, మరోపక్క ఆర్థిక ఇబ్బందులు తోడవ్వడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. జీవితంపై విరక్తి చెందిన సత్తిబాబు ఆదివారం ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపసార్మక స్థితిలో ఉన్న అతనిని కుటుంబ సభ్యులు కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతని ఆరోగ్యం విషమించడంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మామిడాడలో మంగళవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్‌రావు తెలిపారు. కాట్రావులపల్లి గ్రామంలో నిర్వహించిన దాడుల్లో ఒక మహిళ నుంచి 8 అక్రమ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడులకు సంబంధించి ఇద్దరిపై కేసులు నమోదు చేశామన్నారు. అలాగే పెద్దాపురం మండల పరిధిలోని పాత సారా కేసులలో ముద్దాయిలను తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి ఎదుట బైండోవర్ చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పెనుమాలకు ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్

ప్రజాశక్తి - మామిడికుదురు

గోగన్నమఠం కి చెందిన పెనుమాల మురళీకృష్ణ (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్)కు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పొందడం జరిగింది. ప్రొఫెసర్ సూరే పుల్లారావు ఆర్థిక శాఖ అధిపతి (ఆంధ్ర విశ్వవిద్యాలయం) పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్లోని 'రైతు బజార్లు ప్రాముఖ్యత వాటి ప్రభావము "అనే అంశంపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రైతుబజారుల పై చేసిన పరిశోధనకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందారు. పెనుమాల మురళీకృష్ణ గతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజోలు లో కొంత కాలం లెక్చరర్‌గా పని చేశారు. ఎపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సెలెక్ట్ అయ్యి తెలంగాణలో డిగ్రీ కళాశాల సదాశివపేట సంగారెడ్డి జిల్లా కొనసాగుతున్నారు . మురళీకృష్ణ ఆర్థిక శాస్త్రంలో పిహెచ్‌డి పొందటం పట్ల సానికులు భూపతిరాజు సత్తిబాబు రాజు, భూపతి రాజు ఈశ్వర్ రాజు వర్మ, (మాజీ జడ్‌పిటిసి సభ్యుడు), సర్పంచ్ అల్లు విజయలక్ష్మి సురేష్ ,మాజీ సర్పంచ్‌లు లంకె శ్రీనివాస్, చిగురుపాటి పెద్దిరాజు, ఎస్‌సి సొసైటీ ప్రెసిడెంట్ నేల సూర్యనారాయణ, మిత్రులు డాక్టర్ కె. పి. రాజ్ ప్రిన్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్తపేట, డాక్టర్ కె.శ్రీనివాస్, ప్రిన్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వినుకొండ, రుద్రా రత్న శ్రీనివాస్ అభినందనలు తెలిపారు

రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి తనిఖీలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి శివరాం మంగళవారం సాయంత్రం ముమ్మిడివరం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వచ్చే కొత్త ఏడాది నుంచి మార్కెట్ విలువ పెంపుదలలో భాగంగా ముమ్మిడివరం ఎస్‌ఆర్‌ఒ కార్యాలయానికి వచ్చిన డిఐజికి సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సబ్ రిజిస్ట్రారు విధుల్లో లేకపోవటంతో సిబ్బందిపై మండిపడ్డారు. సబ్ రిజిస్ట్రారు సెలవు పెట్టారని కార్యాలయ సిబ్బంది అనడంతో, ఆయన వెంటనే జిల్లా రిజిస్ట్రారు కు ఫోన్ చేసి వివరాలు అడిగారు. జనవరి 1వ తేదీ నుంచి మార్కెట్ విలువ పెంపుదల ఉన్న కారణంగా ఈ నెలాఖరు వరకు సబ్‌రిజిస్ట్రారులకు సెలవు ఇవ్వకూడదని ఆదేశాలు ఉన్నప్పటికి మీరు ఎలా సెలవు యిచ్చారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనితో జిల్లా రిజిస్ట్రార్ ముమ్మిడివరం సబ్ రిజిస్ట్రార్ సెలవు పెట్టిన విషయం తనకు తెలియదని అనడంతో ముమ్మిడివరం సబ్ రిజిస్ట్రార్ నుంచి లిఖితపూర్వక వివరణ కోరాలని ఆదేశించారు. సరియైన వివరణ ఇవ్వని పక్షంలో శాఖాపరంగా అతనిపై చర్యలు తీసుకోవాలని డిఐజి హెచ్చరించారు.

జిలా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం

మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకం నిర్మూలనపై జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్ నందు మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన ఆర్.మహేష్‌కుమార్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలోని విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మాదకద్రవ్యాల అలవాటుకు బానిసలు కాకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థను అమలు పరచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, యువతను సన్మార్గంలో నడిపి, వారిలో వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపర్చి, ఉన్నత లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రోత్సహించాలన్నారు. నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్య ల్లో యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడమన్నది ప్రధాన సమస్యగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత ఏవిధంగా చెడిపో తున్నారో వివరించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందుకు జిల్లా పోలీసుశాఖ చర్యలు చేపట్టిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం యువత పై ఏవిధంగా చెడు ప్రభా వాన్ని చూపివారి జీవితాలను, కుటుంబాలను ఏవిధంగా అస్తవ్యస్తం చేస్తున్నదన్న విషయాలు సులువుగా అర్థమయ్యే విధంగా పోస్టర్లు, పాంప్లెట్లు, బ్యానర్లు సంబంధిత స్కూల్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్‌పి బి. కృష్ణారావు పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఇఒ షేక్ సలీం బాషా, డిఆర్‌డిఒ పీడీ శివశంకర్ ప్రసాద్, ఎపి డి రాంబాబు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా సరఫరా చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

ఎస్‌సిఇఆర్‌టి వారు తయారు చేయించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఉచితంగా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరావు(ఐవి) మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ తరపున గత కొన్నేళ్లుగా పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సరఫరా చేసేవారన్నారు. ఈనెల 21న జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ప్రస్తావించగా సిలబస్ మారిందని సిద్ధం చేయలేక పోయామని సమాధానం చెప్పడం దారుణమని ఎంఎల్‌సి ఐవి అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సాఫ్ట్‌కాపీలు ఎస్‌సిఇఆర్‌టి విడుదల చేసిందన్నారు. ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఉచితంగా సరఫరా చేయాలన్నారు.

బంగారు పతకాలు అందుకున్న క్రీడాకారులు

'కుంగ్ ఫూ'లో ఆరుగురికి పతకాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో జరిగిన అంతర్జాతీయ 'కుంగ్‌ఫూ' లో ఇద్దరు బంగారు పతకాలు, నలుగురు వెండి పతకాలు సాధించారని కోచ్ మట్టా శ్రీనివాస్ తెలిపారు యావర్ అబ్బాస్ 9వ తరగతి (నగరం), బి పార్వెన్ (బి.సావరం) మూడవ తరగతి క్రీడాకారులు బంగారు పతకాలు. మామిడి కుదురు ఒకటవ తరగతి విద్యార్థులు ఓదూరి మనోజ్ఞ శ్రీ వర్షిత, భూపతి యాస్మిక్ బాల, ఐదవ తరగతికి చెందిన కంకిపాటి తనిష్క, 9వ తరగతి విద్యార్థి ఇంజేటి సూర్యశరత్ లూటుకుర్రు క్రీడాకారులు వెండి పతకాలు సాధించారన్నారు ప్రతిభ చూపిన క్రీడాకారులను పలువురు అభినందించారు.

పవర్ లిఫ్టర్ కిరణ్‌కుమార్‌కు అభినందన

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం జికె ఫిట్నెస్ జిమ్‌కు చెందిన పవర్ లిఫ్టర్ చీకురుమెల్లి కిరణ్ కుమార్ ఇటీవల రాజమహేంద్రవరంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపినందుకు ఆయనకు మంగళవారం పలువురు అభినందనలు తెలిపారు. బొమ్మూరులో ఇటీవల నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కిరణ్ కుమార్ మాస్టర్74కేజీ కేటగిరిలో మొదటి స్థానం, బెంచ్ ప్రెస్ లో మొదటి స్థానం సాధించి గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భముగా కిరణ్ కుమార్‌ను మంగళవారం జికె.ఫిట్నెస్ జిమ్ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు ప్రత్యేకంగా ఆయన ను అభినందించారు. ఈ కార్యక్రమములో జిమ్ అధినేత డి. గోపికృష్ణ, డాక్టర్ శివ ఆశిష్ డాక్టర్ కడలి ప్రసాద్, ఎస్ మణికంఠ,డి. మణికంఠ జిమ్ సభ్యులు పాల్గొన్నారు.


కిరణ్ కుమార్ ను అభినందిస్తున్న జిమ్ సభ్యులు

బాధిత కుటుంబాలకు వసుధ ఫౌండేషన్ సాయం

ప్రజాశక్తి - అల్లవరం

బాధిత కుటుంబాలకు వసుధ ఫౌండేషన్ మంగళవారం ఆర్థిక సాయం అందజేసింది. గోడిలంక గ్రామానికి చెందిన రుద్రరాజు సూర్యకాంతం కొంత కాలంగా కాలి కండరాల దగ్గర బ్లడ్ సర్క్యులేషన్ ఆగడంతో సర్జరీ నిమిత్తం రూ.20,000, కిడ్నీ డయాలసిస్ చేయించుకొంటున్న రెల్లుగడ్డ గ్రామానికి చెందిన నడింపల్లి సత్యనారాయణ రాజుకు రూ.20,000 వసుధ ఫౌండేషన్ కన్వీనర్ రుద్రరాజు సత్యనారాయణ రాజు (గోడిలంక సత్తిబాబు), ఫౌండేషన్ పాలకొల్లు కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు బాధితులకు సాయంను అందజేశారు. వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకటరామరాజు బాధితులకు ఈ ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా గోడిలంక గ్రామ సర్పంచ్ రుద్రరాజు పవిత్ర లక్ష్మీపతిరాజు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలోని అనేక స్వచ్ఛంద సంస్థలకు, రోగులకు ఆర్థిక సహాయం చేస్తున్న వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటరమరాజు ఎంతో మందికి ఆదర్శప్రాయమన్నారు. సహాయం చేసిన వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటరమరాజు కు బాధిత కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంద్భంగా గ్రామ పెద్ద వేగిరాజు సుబ్బరాజు వసుధ ఫౌండేషన్ సేవలను అభినందించారు.

ఆర్థికసాయం చేస్తున్న వసుధ ఫౌండేషన్ సభ్యులు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అమలాపురం: స్థానిక కలెక్టరేట్ సమావేశం నందు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు, చిన్నారుల కు పంచిపెట్టారు. కొవ్వొ త్తు వెలిగించి క్రిస్మస్ శుభా కాంక్షలు చెప్పారు. క్రైస్తవులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ఒవరెండ్ నున్న ప్రభు కుమార్ ఎంఒ శివ, వై.పరంజ్యోతి, ఇమ్మానుయేల్, మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.సునీల్ కుమార్, వికాస జిల్లా మేనేజర్ జి. రమేష్ సిబ్బంది విద్యార్థిని పాల్గొన్నారు.

ఆలమూరు: మండల కేంద్రంలోని శ్రీసిద్ధార్థ పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కె.ముల్లారావు, పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు, ప్రిన్సిపల్స్ ఎ.ఇందిరా నిర్మల, ఆర్.గుణశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా వేషధారణలు విద్యార్థుల ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీ, క్రిస్మస్ క్రిబ్ అందర్నీ అలరించాయి.

రామచంద్రపురం: క్రిస్మస్ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం నుంచి నియోజకవర్గంలో క్రీస్తు దేవాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రైస్తవులు క్యాండిల్ ర్యాలీలు నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ద్రాక్షారామంలో రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చి విద్యుత్ దీపాలతో అలరించింది. దీంతోపాటుగా సిబిఎం చర్చ్, పెంథికొస్తూ చర్చలను అలంకరిం చారు తోటపేటలో డాక్టర్ పివివి.సత్యనారాయణఏర్పాట్లను పర్యవేక్షించారు. రాయి చెరువులో పాస్టర్ కనికెళ్ళ ఆనందకుమార్ ప్రార్థన నిర్వహించారు. కార్యక్రమంలో కనకరత్నం పాల్గొన్నారు.

విద్యుత్ వెలుగులతో ఆర్సిఎంచర్చి

క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - కొత్తపేట

వైద్యం ఖర్చుల రీయింబర్స్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2,16,810 చెక్కులను మంగళవారం కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు పలువురికి అందజేశారు. వీరిలో వాడపాలెం గ్రామానికి చెందిన గాదం వివిఎంయు.వినయ్ కార్తీక్‌కు రూ.20 వేలు, కడియం సుహాస్ అన్విత్‌కు రూ.1,08,520, రావులపాలెం గ్రామానికి చెందిన మిరియాల బాలాజీ బాబు రూ.49,395, గోపాలపురం గ్రామానికి చెందిన వంగా శ్రీను రూ.38,895లకు చెక్కులను అందించారు. మొత్తం రూ.2,16,810 ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంఎల్‌ఎ తెలిపారు. కార్యక్రమంలో బండారు బులితాత, మైగాపుల గురవయ్య, పప్పుల కొత్తయ్య,బండారు వీరబాబు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న ఎంఎల్‌ఎ

పలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

విలసవిల్లిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలు గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఉప్పలగుప్తం: గతంలో విలసవిల్లి నుంచి గోకనవిల్లి గ్రామానికి రహదారి నిర్మించేందుకు భూ సర్వే జరిగిందని, ఆక్రమణలు గుర్తించి రాళ్లు కూడా పాతారని అయితే ఆక్రమణలు తొలగించలేదని సర్పంచ్ సలాది ఊర్మిళదేవి రెవెన్యూ అధికారులకు తెలిపారు. విలసవిల్లిలో మంగళవారం తహశీల్దార్ విఎస్.దివాకర్ అధ్యక్షతన రెవెన్యూ గ్రామ సదస్సు నిర్వహించారు. గ్రామం నుంచి గోకనవిల్లి వెళ్లేందుకు సుమారు కిలోమీటరు రోడ్డుతో పాటు దసరాబుల్లోడు కోడుపై వంతెన నిర్మించేందుకు ప్రతిపాదనలు జరిగాయన్నారు. రోడ్డు నిర్మాణానికి సర్వే జరపగా ప్రభుత్వ భూమిని అధికారులు గుర్తించారన్నారు. రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురైనట్టు గుర్తించి సర్వే జరిపి ప్రభుత్వ భూమి హద్దులను తెలుపుతూ రాళ్లు కూడా పాతారని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని రోడ్డు నిర్మాణానికి మార్గం చూపాలని సర్పంచ్ ఊర్మిళదేవి కోరారు. స్పందించిన తహశీల్దార్ దివాకర్ పనుల ప్రక్రియను త్వరితగతిన ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే గ్రామంలో జగనన్న లేఔట్‌లో సరిహద్దు రాళ్లు పాతకపోవడంతో ఎవరి స్థలం, ఎవరిది అనేది తెలియడంలేదని అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరారు. గత ప్రభుత్వంలో 90 మంది లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాలు అందజేశారని కానీ స్థలాలు చూపలేదని తమకు ఇళ్ల స్థలాలు చూపాలని ఇళ్ల పట్టాల లబ్ధిదారులు అధి కారులకు విన్నవించారు. పలు భూ సమస్యలపై గ్రామస్తులు రైతులు అర్జీలను అధికారులకు అందజేసి పరిష్కరించాలని కోరారు. గ్రామసభలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, ఆర్ఐ జి.లలిత, సర్వేయర్లు పాల్గొన్నారు.

మామిడికుదురు: రెవె న్యూ సమస్యల శాశ్వత పరిష్కారము దిశగా కూటమి ప్రభుత్వము ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతుందని పి.గన్నవరం టిడిపి కన్వీనర్ నామన రాంబాబు అన్నారు. మగటపల్లిలో సర్పంచ్ సూరిశెట్టి లక్ష్మి చంటిబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. తహశీల్దార్ వైవి.సుబ్రహ్మ ణ్యాచార్యులు ప్రజల నుంచి అర్జీల స్వీకరించారు. సదస్సులో నామన నాగేశ్వరరావు, బొలిశెట్టి ఏసుబాబు, సూరిశెట్టి బాబి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం: కందులపాలెం గ్రామంలో గల మూడు ఎకరాలు సీలింగ్ భూమిని దళితులకు పేదలకు పంచాలని రైతు కూలీ సంఘం విజ్ఞప్తి చేసింది. అఖిల భారత రైతు కూలి సంఘం ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం మాట్లాడుతూ కందులపాలెంలో గల మూడు ఎకరాల సీలింగ్ భూమిని ఉండూరు గ్రామానికి చెందిన చిగురుపాటి అచ్చన్న, ప్రత్తిపాటి వాణి పద్మశ్రీ అక్రమంగా స్వాధీనం చేసుకొని అనుభవిస్తున్నారన్నారు. ఈ భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు డాక్యుమెంట్స్ సష్టించుకుని గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తున్నారన్నారు. గత అధికారులు ఇచ్చిన ఫేక్ డాక్యుమెంట్స్ వెంటనే రద్దు చేయాలని రెవెన్యూ అధికారులకు వివరించారు. ఇప్పటికైనా ఈ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని గ్రామంలో భూమిలేని దళిత నిరుపేదలకు ఈ భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కందుల పాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో జరిగిన రెవిన్యూ సదస్సులో రైతు కూలీ సంఘం నాయకులు తహశీల్దార్, ఇతర అధికారులకు వినతి పత్రం అందించారు.

కపిలేశ్వరపురం: రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుందని తహశీల్దార్ పి.చిన్నారావు అన్నారు. తాతపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ గూటం శ్రావణి అధ్యక్షతన రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో మేక శివప్రసాద్, గ్రామ కార్యదర్శి (తదితరులు, పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

మా క్లయింటు అయిన పెన్మెత్స విజయలక్ష్మి, భర్త లక్ష్మీ నరసింహరాజు, జయేంద్రనగర్, కాకినాడ అను వారు ది **14-12-2024**న వారి ఇంటి నుండి సర్పవరం జంక్షన్, కాకినాడకు దస్తావేజులు జెరాక్సు కోసం వెళ్ళుతుంటే మార్గ మధ్యలో ఆమె తాలూకు భూమి కాకినాడ రమణయ్యపేటకు చెందిన రి.స.నెం.**107/3**లోని **355.3** చ. గజముల స్థలము హద్దులు, **తూర్పు:** రోడ్డు, **పడమర:** ఇతరుల తాలూకు స్థలం, **ఉత్తరం:** గుత్తుల రామారావు గారి స్థలం, **దక్షిణం:** ధూళిపూడి వెంకట సూర్య కళ్యాణి గారి స్థలం, సదరు ఆస్థి తాలూకు రిజిష్ట్రీ దస్తావేజు నెం. **1059/1995** తేదీ ది **17-02-1995** దారి మార్గములో ఎక్కడో పడిపోయినది. ఎవ్వరికి అయినా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు అందజేయ వలసినదిగా తెలియజేయడమైనది. ఈ దస్తావేజు ఇతరులవ్వరైనా ఈ భూమిపై ఏమైనా లావాదేవీలు జరిపిన యెడల మా క్లయింటును బైండు చేయవని, అట్లు లావాదేవీలు చెల్లనేరవనిల తెలియజేయు చున్నాము.

శ్రీ కుచ్చర్లపాటి తాతంరాజు
గుత్తుల శ్రీనివాసరావు
అడ్వకేట్స్,ముమ్మిడివరం 533216
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ నెం. 94400 41751

SUMMONS
(SUBSTITUTE SERVICE UNDER ORDER V RULE 20 CPC AS PER ORDERS OF THE HON'BLE COURT)

IN THE COURT OF THE HON'BLE V ADDL. JUNIOR CIVIL JUDGE: KAKINADA
O.S. 376/2024

Between
Yendamuri Venkateswara Rao ... Plaintiff
And
1) Davuluri Nagamani
2) Davuluri Venkata Durgarao
3) Davuluri Suresh Kumar ..Defendants
To,
Davuluri Venkata Durgarao,
S/o. Late Suryanarayana Murthy, aged 32 years, contract works, R/o. D.No. 2-16/1, Koti village, near Govt. School Building near Ramalayam, Korukonda Mandal.

That as per the orders of the Hon'ble court notice is hereby published that you shall appear before the Hon'ble court on **09-01-2025** either in person or through your advocate at **10:30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble court as per law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble court dated: 09-12-2024.

Kakinada
22-12-2024
BATCHU RAJESH,
Advocate, D.No. 25-6-37/A,
Gamjamvari Street, Kakinada.

మహారాజశ్రీ 5వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,రాజమహేంద్రవరం
M.V.OP.273/2023

Between:
MARISHE SRINU **...Petitioner**
And
Ch.Satish Babu and Others
...Respondents
R2. Motupalli Subba Rayudu, S/o. Bhadradri, Hindu, Male, Aged not known, Owner of Lorry bearing Regd. **No. AP-37-X-4569,** R/o. D.No:13-10, Madiwada, Akiveedu Mandal, W.G.Dt. BVRM DMC.(As per RC) **...2nd Respondent**

పై నంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూ ర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 27-12-2024** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్ లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
B.మహేష్‌కుమార్
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
24-12-2024 సెల్:8885551188

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA35/2023 in EP1/2022 in OS.139/2019

Between:-
పెనుపోతుల అబ్బాయి **...DHR/Plaintiff**
మరియు
రాజాల సత్యనారాయణమ్మ మరియు ఇతరులు
...JDRS/Defendents
To,
JDR.No.2:- రాజాల రమేష్ S/o. రాజులు, 35 సం॥లు, ఆటో డ్రైవర్, పెనుపోతుల వారి వీధి, పాత SC పేట, భోగపురం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
JDR.No.3:- పెనుపోతుల రాంబాబు, S/o. దొరబాబు, 45 సం॥లు, వ్యవసాయం, భోగాపురం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు EA లో 2వ మరియు 3వ JDR అయిన రాజాల రమేష్ మరియు పెనుపోతుల రాంబాబు అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సదరు **EA35/2023 in EP1/2022** లో ఎన్నిసార్లు నోటీసులు పంపించిన సదరు నోటీసులు తీసుకొనకుండా కలయాపన చేయుచున్నందున శ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీరు ది, **30-01-2025**వ తేదీన ఉదయం **10.30** గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియజేసెకోవలసిందిగా ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది. మీకు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాము.

//By Order of the Hon'ble Prl.Junior Civil Judge Court Pithapuram//
G.Surya Prakash Rao
Advocate, Pithapuram,
Cell:7012842337

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా
Creditor I.P.44/2024

Between:-
Putta Chandrasekhar **...Petitioner**
And
R1. Pothula Veera Venkata Srinivas Kumar, S/o Late Jagannadha Rao, Hindu, aged 53 years, School Assistant (Maths), ZP High School, Kanavaram Village, Rajanagaram Mandal, East Godavari District, R/o.D No 24-11-6/2, Racharla Vari Street, Near Skating Park, Weavers Colony, Rajamahendravaram,East Godavari District,
R2. Pothula Ravi Sai Akil, S/o Veera Venkata Srinivas Kumar, Hindu, aged 25 years, R/o D No 24-11-6/2, Racharla Vari Street, Near Skating Park, Weavers Colony, Rajamahendravaram East Godavari District,
R3. Pothula Sai Dhiraj @ Dhiraj, S/o Veera Venkata Srinivas Kumar, Hindu, aged 24 years, R/o D/No 24-11- 6/2, Racharla Vari Street, Near Skating Park Weavers Colony, Rajamahendra varam, East Godavari District,
R4. Tamma Veera Venkata Lokesh, S/o Veera Venkateswa Rao, Hindu, aged 28 years, R/o.D No 58-24-12, Sanjeev Nagar, Rajamahendra varam, East Godavari District,
1,2,3,4, Respondents.

పై గ్రంధములో 2,3,4, ప్రతివాదులకి 1వ ప్రతివాది, వ్రాసి ఇచ్చిన క్రయ దస్తావేజు **నెం.19950/2024 ది.25-07-2024** SRO రాజమండ్రి సబ్ రిజిష్ట్రరు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన సదరు దస్తావేజు చెల్లదని మరియు 1వ ప్రతివాదిని ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పిటిషనర్ పై కోర్టులో గ్రంధము దాఖలు చేసిఉన్నారు. కావున ఎవరికైనా పై గ్రంధములో ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది.06-01-2025** తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం **10.30** గం॥లకు స్వయంగా గాని, లేదా మీ ప్లీడరు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనిచో కోర్టు చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు.

(By Order of Court)
డి. విక్టర్‌బాబు
టి. రాజేశ్వరి
రాజమండ్రి అడ్వకేట్స్,రాజమండ్రి
18-12-24 సెల్:7794831531

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం.5/2021

పార్టీలు:-
1. శ్రీ శ్రీనివాస డిజైనర్స్, రిప్, ప్రొప్రయిటర్, దాసరి శ్రీనివాసరావు, తుని
2. దాసరి శ్రీనివాసరావు **...పిటీషనర్లు**
మరియు
కొప్పర్తి సత్యనారాయణ వగైరా
...రెస్పాండెంట్లు
2. అద్దంకి రాంబాబు, హిందువు, వయస్సు 40సం॥లు,కేరాఫ్ అద్దంకి రాణి, డోరునెం.4-120, బాబానగర్, ఈతకోట-533238,రావులపాలెం, డా॥బి.ఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా.
5. మామిడి కాంతం అనే వడ్డీల కాంతం, హిందువు, వయస్సు 60సం॥లు వార్డు నెం.5, కొండావారి పేట, తుని-533401 కాకినాడ జిల్లా.
7. గారా ప్రభాకర రావు, (తండ్రి) పెద్ద నూకరాజు, హిందువు, వయసుస 50 సం॥లు, డోరు నెం.19-143, గారావారి బీడు, పాయకరావుపేట-531126, విశాఖపట్టణం జిల్లా.
17. చింతపల్లి శివారెడ్డి,(తండ్రి)(లేటు) చింతారెడ్డి, హిందూ,డోర్‌నెం.1-64, 2వ వార్డు,నెం.6,వేపచెట్టు వీధి, అమ్మాజిపేట, తుని,533401, కాకినాడ జిల్లా.
28. బండి కోటి, హిందువు, వయస్సు,32 డోరు నెం.8-9-73, పెద్దవీధి, తుని-533401, కాకినాడ జిల్లా.
38. కె.మణి, హిందువు, వయస్సు 52 సం॥లు, కేరాఫ్ పెద్దిరెడ్డి సత్య, పెద్దిరెడ్డి వారి వీధి, పాయకరావుపేట-531126.
42. తూతిక కామేశ్వరరావు, (తండ్రి) భాస్కరరావు, హిందువు, వయస్సు 48సం॥లు, డోరునెం.13-9-20, కొత్తపేట, గొల్లవీధి, విజయనగరం-535002, విజయనగరం జిల్లా.
50. యస్.వాసు, హిందువు, వయస్సు 40సం॥లు, కేరాఫ్ చందారామ్ బోసు, డోరు నెం.128, వీధి నెం.329, సాయినగర్, తుని-533401, కాకినాడ జిల్లా.
85. అంబికా కలెక్షన్స్, రిప్రజెంటేడ్ బై ప్రొప్రయిటర్, కె.సత్యనారాయణ, హిందువు, వయస్సు 45 సం॥లు, మాస్కు సెంటర్, మెయిన్ రోడ్డు, కాకినాడ, కాకినాడ జిల్లా.
100. బూడిద కృష్ణ, (తండ్రి) (లేటు) సత్యనారాయణ, కేరాఫ్ బూడిద వీరభద్రుడు, హౌల్‌సేల్ & రిటైల్ క్లాత్ మర్చంట్స్, కొప్పర్తి బిల్డింగ్ ప్రక్కన, మెయిన్ రోడ్డు, తుని-533401, కాకినాడ జిల్లా. **...రెస్పాండెంట్లు**

పై పిటీషనర్లు ఇన్సాల్‌మెంటుగా డిక్లేర్ చేయమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరుకు గాను పై కోర్టులో **ది.2-01-2025** వ సం.రం. తేదీకు వాయిదా అయి వున్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది.02-01-2025**వ సం.రం. తేదీ ఉదయం **గం.10.30** ని॥లకు స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై పిటీషను మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి(రాంబాబు)
పిటీషనర్ తరపున అడ్వకేట్,
డోరు నెం.86-11-11/1
వాడ్రేవునగర్, తిలక్ రోడ్డు,
రాజమహేంద్రవరం.